జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 10 | మార్చి | 2025 ◆ పేజీలు : 7

## కరీంనగర్ సీపిగా గౌస్ ఆలం బాధ్యతలు స్వీకరణ



*కరీంనగర్ క్రైం, మార్చి 09, ప్రజాజ్యోతి:* కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఆదివారం బాధ్యతల స్వీకరించారు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న ఆయన నూతన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా నియమించబడ్డారు.బాధ్యతల స్వీకరణకు కరీంనగర్ కు విచ్చేసిన గౌస్ ఆలం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా ఉన్న అభిషేక్ మొహంతి ఐపీఎస్ ను పూల మొక్కను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.కమిషనరేట్ లోని నేరాలు, శాంతి భద్రతల గురించి తెలుసుకున్నారు. నూతన పోలీసు కమీషనర్ కు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి.అనంతరం కమిషనరేట్ లోని

మిగతా 2 లో...



# అధికారులే... అమ్మానాన్నయ్యారు...

2 లో..

● అంగరంగ వైభవంగా అనాథ యువతి వివాహం ● కరీంనగర్ కళాభారతిలో పెళ్లి జరిపించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ● మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.. ● అతిథులుగా జిల్లా అధికారులు.. ● అనాథకు వివాహం జరిపించడం ● చాలా ఆనందంగా ఉంది... ● మౌనికకు ఎల్లవేళలా అండగా ఉంటాం.. ● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ● అనాథలకు పెద్దన్న రేవంత్ రెడ్డి.. ● నిరంతరం తోడుగా ఉంటుంది సర్కార్.. ● మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

## మృత్యువుతో పోరాడి ఓడిన యువకుడు..

### ఆపన్న హస్తం కోసం కుటుంబం ఎదురుచూపు.



*ఎల్లారెడ్డిపేట, మార్చ్ 9 (ప్రజాజ్యోతి)*

తల్లి వ్యవసాయ కూలి, తండ్రి బతుకు దెవురువు కోసం కనిపించకుండా వెల్లి పోవడంతో తమ్ముడు సురేష్ చదువు భాద్యత తల్లి పోషణ భాద్యత తో చదువు మద్యలో ఆపుకుని కుటుంబం పోషణ నకు శుభ కార్యాలకు డిజే టేంట్ హౌస్ లో దినసరి కూలీ గా

మిగతా 2 లో...

## నా కంఠంలో ఊపిరి ఉన్నంత వరకు దేవుడి పైన రాజకీయం చేయను



*ధర్మపురి(మార్చి 09) ప్రజాజ్యోతి:* ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ధర్మపురి శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి వారి ఆశీస్సులతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిందని,ప్రతి సంవత్సరం స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని,కేవలం మన రాష్ట్రం నుండే కాకుండ ఇతర రాష్ట్రాల నుండి కూడా స్వామి వారిని దర్శించుకొవడానికి భక్తులు రావడం జరుగుతుందని,ప్రతి సంవత్సరం స్వామి వారి కళ్యాణం దేవలయంలోని శేషప్ప కల వేదిక మీద నిర్వహించడం జరుగుతుందని దాని వల్ల కేవలం కొంత మంది భక్తులు వీక్షించడానికి అవకాశం ఉందని,దాన్ని దృష్టిలో ఉంచుకొని

మిగతా 2 లో...

## కరీంనగర్ సీపిగా గౌస్ ఆలం బాధ్యతలు స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి...)

పోలీస్ అధికారులు నూతన పోలీసు కమీషనర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా నేరాల నియంత్రణ పై ప్రధాన దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలు కాపాడటం,రోడ్డు భద్రత, ఉల్లంఘనల నివారణ,పట్టణ పోలీసింగ్ పై దృష్టి సారించడం,పౌర-ఆధారిత పోలీసింగ్ సేవలు , ప్రజా భద్రతా సమస్యలు పరిష్కరించుట కృషి చేస్తామన్నారు.పోలీసింగ్ లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామన్నారు. కమిషనరేటులోని పోలీసు అధికారులు సిబ్బంది సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ,రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ కమిషనరేట్ లోని ఏసీపీ లు,ఇన్స్పెక్టర్లు ,ఆర్ ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మృత్యువుతో పోరాడి ఓడిన యువకుడు..



(మొదటి పేజీ తరువాయి...)

రోజువారి కూలీ తో కుటుంబాన్ని గత కొన్ని సంవత్సరాలుగా పోషించుకుంటూ వస్తున్న నమలికొండ నూతన్ (28) యువకుడు తన తల్లి కూలి పనులు కు వెళ్ళగా తల్లి మరియు తమ్ముడి కోసం వంట చేసే సమయంలో అగ్ని ప్రమాదం జరగడంతో ఆకలితో ఉన్న ముగ్గురు కోసం బువ్వ వండుతుండగా హఠాత్తుగా వండుతున్న బువ్వ నూటికి చేరకుండానే యమపాశం నూతన్ కు చుట్టుకొని గ్యాస్ స్టవ్ పొయ్యి మీద పడి మొత్తం శరీరం అంటుకొని కాలిపోతున్న సమయంలో చుట్టుపక్కల వారు గమనించి గాంధీ హాస్పిటల్ కు తరలించారు. రెండు నెలల క్రితం జరిగిన ఈ సంఘటన వల్ల ఒక్కడు బువ్వ కోసం ఇది పోరాటం ఈ పోరాటంలో అనుకోకుండా ముగ్గురు కుటుంబ సభ్యుల కు నోటికి బువ్వ అందకుండానే బువ్వ ఉడుకుతుండగానే అనుకోకుండా హఠాత్తుగా అప్పటిదాకా ఆరోగ్యంగా ఉన్న నవ యువకుడు నమలికొండ నూతన్ మండుతున్న స్టవ్ మీద స్పృహ కోల్పోయి వెలుగుతున్న గ్యాస్ సిలిండర్ పొయ్యి మీద పడి తీవ్ర గాయాలయి ఒల్లంతా కాలిపోవడం గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే గాంధీ హాస్పిటల్ లకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం అకాల మృత్యువాత పడడం ఒక నిరుపేద కుటుంబం కు చెట్టంత అ ఎదిగిన కొడుకు హఠాత్తుగా చనిపోవడంతో తల్లి మరియు తమ్ముడు దానితోపాటు గ్రామస్తులు అంతా కన్నీటి శోక సంద్రంలో మునిగిపోయారు.

**రెండు నెలలు గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మృత్యు ఒడిలోకి జారుకోవడంతో రాజన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.**

ఓ యువకుడు ఇంట్లో సిలిండర్ మీద వంట చేస్తూ కళ్ళు తిరిగి స్టవ్ మీద పడిపోవడంతో మంటలు వ్యాపించి శరీరం పూర్తిగా అంటుకోగా హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన నమలికొండ నూతన్ (28) రెండు నెలల క్రితం తన అమ్మ ఊరెల్లగా ఇంట్లో వంట చేస్తూ కళ్ళు తిరిగి స్టవ్ పై పడిపోవడంతో వెంటనే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తరలించగా 60% శరీరం అంటుకుందని డాక్టర్లు పేర్కొనడంతో మెరుగైన వైద్యానికి హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తుండగా శనివారం చనిపోయాడు. మృతునికి తల్లి రాజవ్వ, తమ్ముడు నరేష్ ఉన్నారు. రాజన్నపేట గ్రామస్థులు మొత్తం ప్రభుత్వానికి ముకుమ్మడిగా ప్రాధేయ యావత్తు గ్రామం పై నిరుపేద కుటుంబం దీనమైన ఘోరమైన పరిస్థితి గమనించి మండలంలో జిల్లాలో ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ నాయకులు సామాజిక సేవా కార్యకర్తలు వీరి కుటుంబాన్ని ఆదుకోవడానికి తమ వంతు సహాయాన్ని ఈ సహాయం అందితే గాని తమ్ముడు మరియు తల్లి జీవితం ముందుకు పోలేని పరిస్థితి ఇంత ఘోరమైన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మానవత్వంతో రాజకీయ నాయకులు అధికారులు మరియు సామాజిక సేవా కార్యకర్తలు తమ వంతు సహాయం అందించాలని యావత్తు గ్రామం మొత్తం శోక సముద్రమై నెలకొని ఉన్నది. మానవత్వం కలిగిన వ్యక్తులు సంస్థలు వ్యవస్థలు రాజకీయ నాయకులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అందించే వ్యవస్థలు తమ వంతు సాధ్యమైనంతవరకు అండగా ఏదైనా సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకొని చనిపోయిన నూతన్ యొక్క తమ్ముడు మరియు తల్లికి ఆత్మస్థైర్యం ఇస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని యావత్తు రాజన్నపేట గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు... మానవతామూర్తులు ఈ విషయాన్ని మరి ఒకసారి పరిశీలించి తమ ఆపన్న హస్తం కోసం నూతన్ అకాల మృతి పట్ల యావత్తు రాజన్నపేట గ్రామం మొత్తం కుటుంబం కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు.. మృతుడు నూతన్ యొక్క కుటుంబం ఫోన్ పే నెంబర్ 9347935703.

# అధికారులే అమ్మానాన్నయ్యారు...

*కరీంనగర్ బ్యూరో, మార్చి09, (ప్రజాజ్యోతి)*

బాజా భజంత్రీలు,మేలా తాళాలు ఒక వైపు,పెద్ద ఎత్తున అతిథులు,వేద పండితుల మంత్రోచ్చారణాలు మరోవైపు కోలాహలం,సందడే సందడి.. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సాయం అందించిన సందర్భం ఆది. అదొక వైభవోపేతంగా జరిగిన ఘట్టం. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వివాహ వేడుక.ఈ వేడుకకు కరీంనగర్ లోని కళాభారతి ఆడిటోరియం వేదిక అయింది. ఈ పెండ్లికి పెద్దలుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దలుగా వ్యవహరించారు. ఈ వివాహ వేడుకకు ఒక ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సధనంలో పెరిగిన ఓ అనాథ యువతికి ఆదివారం కరీంనగర్ కళాభారతిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. ఆ యువతికి తల్లిదండ్రులు లేరు. అనాథ అయినా ఎలాంటి లోటు రాకుండా అధికారులే అమ్మానాన్న అయ్యారు. తల్లిదండ్రుల బాధ్యతలు నిర్వర్తించారు జిల్లా కలెక్టర్. ఆమెకు కలెక్టర్, ఎమ్మెల్యే సత్యనారాయణ, అధికారులందరూ పెద్దదిక్కుగా నిలిచారు. ఏ యువతికి కూడా జరగని విధంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించి కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేము తోడుగా నిలుస్తామనే భరోసాను కల్పించారు. అనాథలు ఎవరు కూడా ఎవరూ లేరనే బాధ పెట్టుకోవద్దని నిరూ పించారు. వివరాల్లోకి వెళితే తల్లిదండ్రులు లేకపోవడంతో 2017లో పూజ (మౌనిక)ను కరీంనగర్ బాలసదనంలో చేర్పించారు. అక్కడ అధికారులు ఆమెకు చదువు చెప్పించడంతోపాటు ఆలనాపాలన చూశారు. ఇంటర్ తర్వాత ఎంపీహెచ్ డబ్ల్యు కోర్సు చేసి ఇంటర్న్షిప్ చేస్తుండగా పెద్దపెల్లి జిల్లా మంథనికి చెందిన సాయి తేజతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ విషయం యువతి అధికారులకు చెప్పడంతో .. యువకుడితో మాట్లాడగా పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. కుటుంబసభ్యులు అంగీకరించడంతో మహిళ, శిశు సంక్షేమశాఖ అధికారులు పెళ్లి నిశ్చయించారు. అధికారులే పెళ్లి పెద్దలుగా మారి అన్ని పనులు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ పెళ్లికి వచ్చే అతిథులకు భోజనం ఏర్పాటు చేసి పెద్ద మనసు చాటుకున్నారు. కలెక్టర్ పమేలా సత్పతి దంపతులను ఆశీర్వదించి.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తాను స్వయంగా రాసిన లెటర్ ను వధూవరులకు అందించారు. అదేవిధంగా మౌనిక వివాహానికి జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, జిల్లా యంత్రాంగం, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, ఎన్జీవో నాయకులు వివిధ శాఖల అధికారులు అందరూ సహాయం అందించారు. అందరూ కలిసి మౌనిక వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేమున్నామనే భరోసా కల్పించారు అధికారులు.

### మౌనికకు వివాహం చేయడం చాలా ఆనందంగా ఉంది.. ఎల్లవేళలా అండగా ఉంటాం.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

అనాథ యువతి మౌనికకు జిల్లా యంత్రాంగం తరపున తన ఆధ్వర్యంలో వివాహం జరిపించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మౌనికకు ముగ్గురు చెల్లెలు ఉన్నారని, వాళ్లకు అమ్మ నాన్న లేరని కలెక్టర్ తెలిపారు. మౌనిక నర్సింగ్ వరకు చదివి ప్రయోజకురాలుగా మారిందని, ఆమెను మరింత ఉన్నత చదువులు చదివించాలని సాయి తేజ, వారి కుటుంబ సభ్యులకు రిక్వెస్ట్ చేశామని తెలిపారు. మౌనిక చెల్లెలు కూడా బాగా చదివించాలని కోరామని పేర్కొన్నారు. వారు కూడా తమ రిక్వెస్ట్ కు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మౌనిక చెల్లెలను బాగా చదివించాలని మౌనికకు సాయి తేజకు చెప్పామని పేర్కొన్నారు. వివాహ వేడుకకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సైతం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అధికారులు టిఎన్జీవోలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సాయం అందించారని పేర్కొన్నారు. అనాథలు ఎవరూ బాధపడవద్దని వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని, ఆపదలో ఉన్న మనిషికి మనిషిగా ప్రేమతో సహాయం చేయడం గొప్పతనం అన్నారు. మౌనిక కుటుంబానికి సైతం నిరంతరం ఉండగా ఉంటామని, అనాధలకు దారి చూపిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు.

### మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

అనాతలకు పెద్దన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అనాధలు ఎవరు లేరని బెంగ పెట్టుకోవద్దని, ప్రభుత్వం నిరంతరం తోడుగా ఉంటుందని మానకొం డూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక అనాథ యువతికి వివాహం ప్రభుత్వా నిధులు, దాతల సహకారంతో జరిపించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనాధలకు అండగా నిలుస్తాననే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. అనాథలు ఎవరు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. నిన్ననే మహిళా దినోత్సవ సందర్భం గా ముఖ్యమంత్రి మహిళల సంక్షే మానికి అనేక ప్రణాళికలు పాలసీల రూపొందించాలని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

### ఏ ఆడపిల్లకు జరగని విధంగా ఘనంగా మౌనిక వివాహం.. సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.. జిల్లా సంక్షేమ అధికారి సబిత..

ఏ ఆడపిల్లకు జరగని విధంగా మౌనిక వివాహం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి సబిత పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దగ్గరుండి తల్లితండ్రుల బాధ్యతను నెరవేర్చరని తెలిపారు. వివాహ వేడుకకు జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, టీఎన్జీవో ప్రతినిధులు, గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, డాక్టర్లు వివిధ శాఖల అధికారులు, అనేకమంది ఆర్థిక సాయం అందించారని పేర్కొన్నారు. అందరికీ జరిపించినట్లు సంప్రదాయపద్ధంగా హల్దీ ఫంక్షన్, మెహందీ ఫంక్షన్, కళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహిం చామని తెలిపారు. మౌనికకు తల్లిదండ్రులు అందించిన విధంగానే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందరం కలిసి వస్తువులు అందించామని చెప్పారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కళ్యాణానికి వచ్చిన అతిథులకు భోజన ఏర్పాట్లు చేశారని తెలిపారు. తమ శాఖ ఆధ్వర్యంలో మౌనిక వివాహం జరిపించడం ఆనందంగా ఉందని జిల్లా సంక్షేమ అధికారి సబిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీఓ పర్వీన్, స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు శోభారాణి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, సిడిపివోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నా కంఠంలో ఊపిరి ఉన్నతవరకు దేవుడి పైన రాజకీయం చేయను



(మొదటి పేజీ తరువాయి...)

ఆలయ అర్చకులు అధికారులు స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయంలో కాకుండా బయట నిర్వహించాలని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని.వెంటనే మంత్రి కొండ సురేఖకి విషయాన్ని వివరించి స్థానిక బ్రాహ్మణ సంఘం పక్కన గల యాగ శాల స్థలంలో కళ్యాణం నిర్వహించడానికి అనుమతులు తీసుకోవడం జరిగింది.ఫిబ్రవరి 28,25 నాడు దేవాలయ అధికారులు అర్చకులు తనకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని.దాని పైన తాను మంత్రి కొండ సురేఖ కి,ఎండోమెంట్ కమిషనర్ కి ఉత్తరం రాయడం జరిగిందనీ,దీని పైన మార్చి4,25 తేదిన యాదాద్రి దేవాలయ ప్రధాన అర్చకులు,మార్చి 5,25 తేదిన భద్రాద్రి దేవాలయ ప్రధాన అర్చకులు అక్కడి స్వామివార్ల కల్యాణాలు బయట నిర్వహించడం జరుగుతుందనీ,వారు లేఖలు పంపించడం జరిగిందనీ,శృంగేరి పీఠంకి చెందిన స్వామి వారు కూడా ఈ కళ్యాణం నిర్వహించే స్థలంలో వేద పాఠశాలను ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేయడం జరిగిందనీ,మార్చి 5,25 నాడు రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికారికంగా స్వామి వారి కళ్యాణాన్ని బయట నిర్వహించడానికి ఉత్తర్వులు రావడం జరిగిందని, మార్చి 7,25 తేది నాడు ఆలయ అర్చకులు స్వామి కల్యాణం నిర్వహించే స్థలానికి భూమి శుద్ధి పూజ చేయడం జరిగింది.తాను చనిపోయేవరకు దేవుడి దగ్గర రాజకీయం చేయనని,డిసెంబర్ 09,22 తేది నాడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి కమిటీ సభ్యులె స్వామి వారి కళ్యాణం దేవాలయంలో నిర్వహించడం వల్ల అందరూ భక్తులు విక్షించలేక పోతున్నారని,కాబట్టి బయట నిర్వహించాలని ఒక తీర్మానం చేయడం జరిగింది కానీ అప్పుడు మంత్రిగా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ దాన్ని అమలు చేయలేదని, ఇది మేము తొందరపాటులో తీసుకున్న నిర్ణయం కాదని,వేద పండితులు అర్చకులు,బ్రాహ్మణోత్తముల సలహాలు సూచనల మేరకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని,మార్చి నెల 11 వ తేదిన సాయంత్రం 6 గంటలకు నిర్వహించే స్వామి వారి కళ్యాణంలో భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామని,కళ్యాణం పూర్తి అయిన అనంతరం తన స్వంత ఖర్చులతో కళ్యాణం జరిగిన స్థలం చుట్టూ కంచె వేయిస్తమని,కళ్యాణ మండపం ఏర్పాటు చేసి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి ఫ్లడ్ వాల్ ఏర్పాటు చేస్తామని,అన్నదాన స్థలం కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సంధర్భంగా విప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెనే హాస్పిటల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

### ముఖ్య అతిథిగా సినీ నటి,బిగ్ బాస్ 5 కంటేస్టెంట్ శ్రీమతి లహరి షారి





*కరీంనగర్ బ్యూరో, మార్చి 09, (ప్రజాజ్యోతి)*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక రెనే హాస్పిటల్ కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిగ్ బాస్ 5 కంటెస్టెంట్ సినీనటి ఎంటర్ప్యూనర్, సోషల్ యాక్టివిస్ట్, శ్రీమతి లహరి షారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యల పట్ల సరైన అవగాహన కలిగి ఉండి దృఢమైన ఆలోచన విధానంతో వాటిని ఎదుర్కోవాలని జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను సానుకూల దృక్పథంతో పరిష్కరించే దిశగా ప్రతి మహిళ ఆలోచన చేయాలని ప్రతి చిన్న విషయానికి కృంగిపోకుండా నేను మహిళను నాతో ఏమీ కాదు అన్న ఆత్మ న్యూనతా భావాన్ని విడిచిపెట్టి మహిళా అంటే పురుషుని కంటే ఎందులోనూ తక్కువ కాదు అన్న ధైర్యంతో ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో రజనీ సంతాన సాఫల్య కేంద్రం చైర్మన్ మరియు రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన డా.బంగారి రజిని ప్రియదర్శిని గారు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని ఆరోగ్యపరంగా కూడా స్త్రీలు పురుషుల కంటే ఎంతో మెరుగని కాబట్టి వారు ఎదుర్కొనే సమస్యలకు దీటుగా సమాధానం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి గారు మాట్లాడుతూ మా సంస్థలో పని చేసే ఉద్యోగుల్లో సింహభాగం మహిళలే ఉన్నారని వైద్య రంగంలో రోగుల సేవలో స్త్రీల పాత్ర ఎంతో ప్రత్యేకమని వారు అన్నారు.ఈరోజు వైద్యరంగంలో వైద్య విద్యార్థుల్లో చాలావరకు స్త్రీలే ముందున్నారని వారు అన్నారు. వైద్యరంగం అంటేనే నర్సింగ్ అని నర్సింగ్ విభాగం అనేది మహిళలు లేకుండా ఊహించడం అనేది అసాధ్యమని వారు అన్నారు రోగుల సేవలలో స్త్రీల పాత్ర తల్లి లాంటిదని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్లో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.ఈ మహిళ దినోత్సవం లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర చారి, డీన్ మరియు సీనియర్ అనస్థీషియా వైద్య నిపుణులు డాక్టర్ మునిష్, డా. కృష్ణారెడ్డి డా.లతీష్ రెడ్డి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ దినకర్ తాటిమట్ల, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, బయో మెడికల్ ఇంజనీర్ రతన్, హాస్పిటల్ మేనేజర్ ప్రఫుల్, నర్సింగ్ సూపరింటెండెంట్ సంప్రీతి ,హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత పై అవగాహన అవసరం

### ప్రచారంలో పాల్గొన్న హుజురాబాద్ కమిటీ సభ్యులు

*కరీంనగర్ బ్యూరో,మార్చి 9 (ప్రజాజ్యోతి)*



కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని పాల్గుణ మాసం ప్రారంభ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత పై అందరికీ అవగాహన ఎంతైనా అవసరం ఉందని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో యోగి ప్రబోధానంద యోగ పీఠం స్థాపించిన ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించినటు వంటి 100 ఆధ్యాత్మిక రచనలను ఆదివారం రోజున వీణవంక మండలం లోని ఇంటింటా ఆధ్యాత్మిక జ్ఞాన పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రచారం చేయడం జరిగింది. త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ, అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ. ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందన్నారు. ఫాల్గుణ మాసం ? హోలీ పౌర్ణమి పండుగ సందర్భంగా మన పండుగల పై అవగాహన కల్పించి పండుగ అంటే పండు వలె మారడం అనగా జ్ఞానంలో తలకాయను పండించుకోవడం పండితుడిగా, జ్ఞాని గా మారడం అని ప్రతి పండుగ రోజు ప్రపంచ పనులు వదిలి దేవుని జ్ఞానం తెలుసుకోవాలని సర్వ మానవాళికి సమన్వయ జ్ఞానాన్ని అందించిన త్రైత సిద్ధాంత భగవద్గీతను చదవాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.సృష్టి ఆది లోనే ఆకాశవాణి గా ఆదిత్యుని కి బోధచేయబడిన అదే గీతా సారమునే, తిరిగి ద్వాపరమున భగవానుడైన శ్రీ కృష్ణుడు, భక్తుడైన అర్జునునికి గీతోపదేశం చేయుచూ, జీవుణ్ణి అజ్ఞానములో బంధించునవైన గుణత్రయములను మాయగా పోల్చి, మిత్రారిషడ్వర్గాలను పూర్తిగా నియంత్రించుకోమని, నిస్త్రగుణ్యుడవు కమ్మని హితవు పలికాడు.అలా భగవానుని గీతోపదేశమును పొంది సంపూర్ణ గుణహారుడైన భక్తుడే ఆ ఫల్గుణుడు .అందుకే అర్జునుని గుర్తుకొరకు ఫల్గుణా అంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు సతీష్ చారి, గోపి కృష్ణ, రామస్వామి, తిరుపతి, రాహుల్, నరేష్, ప్రియాంక, అద్వితీయ, జ్యోతి, పద్మ, చంద్రమ్మ, శ్రీదేవి, రాధిక, కుమారస్వామి, శివ సాయి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ మార్ట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



*కరీంనగర్ బ్యూరో, మార్చి 08, (ప్రజాజ్యోతి)*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జగిత్యాల ఎస్ ఎల్ మార్ట్ లోని పనిచేస్తున్న మహిళా మణులను ఘనంగా సత్కరించి సన్మానించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎల్ మార్ట్ ఎండి. ఐత మహేష్ మాట్లాడుతూ... తన ఎస్ ఎల్ మార్ట్ లో పనిచేస్తున్న మహిళలందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని, అబల కాదు సబల అని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ మార్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న విశ్వేశ్వర స్వామి శివాలయం 8 వార్షికోత్సవం ఆలయ

### చైర్మన్ కాసర్ల మల్లారెడ్డి వైస్ చైర్మన్ బసవత్తుల జ్ఞానేంద్రాచారి

*కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 9*





కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో గల శ్రీ విశ్వేశ్వర స్వామి శివాలయం 8వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఈనెల మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కాసర్ల మల్లారెడ్డి వైస్ చైర్మన్ బసవత్తుల జ్ఞానేంద్రాచారి కోశాధికారి ఉప్పుల రమేష్ లు ఆదివారం రోజున తెలిపారు ఉదయం 7 గంటల నుండి పురోహితులు నిట్టూరు సతీష్ శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం అర్చనలు 11 గంటల నుండి శివ పార్వతుల కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు వివరించారు ఆర్థిక సహాయం అందించే దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కమిటీని సంప్రదించాలని కోరారు

# భారత రాజ్యాంగ రక్షణ మనందరి బాధ్యత

### మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రాజ్యాంగం కల్పించిన కనీస సదుపాయాలు కూడు, గుడ్డ విద్యా వైద్యం వసతి పేదలకు అందాలి

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఐక్యతతో పోరాడి హక్కులను సాధించుకోవాలి

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

*పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 9:*

మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఈ మేరకు ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ కూడలిలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయులకు జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం శూద్రులకు ఎటువంటి హక్కులు లేవని, డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరికీ రిజర్వేషన్లు అందుతున్నాయని తెలిపారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. యువత మద్యం మత్తు పానీయాల అలవాటు కాకుండా ఉన్నత చదువులు చదివి గొప్ప వాళ్ళు కావాలని ఆకాంక్షించారు, మహిళలకు సమాన హక్కులు కావాలని కృషి చేసిన అంబేద్కర్ నీ గుర్తుంచుకోవాలని తెలిపారు. మహిళలకు రాజ్యాంగం ద్వారా పురుషులతో సమాన హక్కులు కల్పించబడ్డాయని, మహిళ వంటింటికే పరిమితం కాకుండా విద్యావేత్తలుగా ఎదగాలని తెలిపారు. . బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదగడం కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. సమ సమాజం ఏర్పాటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. యువత , మహిళలు విద్యాపరంగా ఎదగాలని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని వారి యొక్క ఆశయాల కనుగుణంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్, సానపురి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు దుమ్ముడు శేఖర్ రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం 23వ డివిజన్ అధ్యక్షులు రాసపల్లి రమేష్ రాసపల్లి సాయి రేవల్లి లక్ష్మణ్ ఎర్రల కుమారస్వామి తగురం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయులకు జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరికీ రిజర్వేషన్లు అందుతున్నాయని తెలిపారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దళితులు విద్యావేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. దళితులు ఆర్థికంగా ఎదగడం కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. సమ సమాజం ఏర్పాటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. యువత , మహిళలు విద్యాపరంగా ఎదగాలని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని వారి యొక్క ఆశయాల కనుగుణంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్, సానపురి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు దుమ్ముడు శేఖర్ రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం 23వ డివిజన్ అధ్యక్షులు రాసపల్లి రమేష్ రాసపల్లి సాయి రేవల్లి లక్ష్మణ్ ఎర్రల కుమారస్వామి తగురం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# అంతరిక్షానికి చేరిన మహిళా శక్తి





**పెద్దపల్లి ప్రతినిధి , (ప్రజా జ్యోతి), మార్చి09:**
ఆధునికయుగంలో మహిళలు అన్నీ రంగాల్లో రాణించడం గొప్ప విషయమని పలువురు వక్తలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ముత్యాల పోచమ్మవాడలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, గడిచిన పదేళ్లలో సైనిక, రక్షణ, అంతరిక్ష ప్రయోగ రంగంలో మహిళల పాత్ర విశేషంగా పెరిగిందనారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో సైతం పురుషులకు ధీటుగా మహిళాశక్తి తన ప్రభావాన్ని పంచుకుంటోందని, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళల ప్రాముఖ్యత పెరగడం స్వాగతించదగ్గ పరిణామమన్నారు. అంతకుముందు మహిళలకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి ఫుడ్ బ్యాంకు వ్యవస్థపాక అధ్యక్షులు మంథని నర్సింగ్ బహుమతులు అందించారు. ఈ వేడుకల్లో వార్డు మహిళలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు తరలి వెళ్లిన పద్మశాలి నాయకులు




**చొప్పదండి ,మార్చి 9 ( ప్రజా జ్యోతి ):**
హైదరాబాదులో ఆదివారం జరిగిన పద్మశాలి మహాసభకు చొప్పదండి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ తరలి వెళ్లారు. మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఎలిగేటి మల్లేశం, నాయకులు చిందం లక్ష్మీనారాయణ,భీమనాతిని చంద్రయ్య, దూస శ్రీనివాస్, మచ్చ సత్యనారాయణ,దూస మురళి, ఉడుత రాయమల్లు, ఎలిగేటి శ్రీనివాస్, అలిశెట్టి కనకయ్య, ఎలిగేటి రాజయ్య, శంకరయ్య అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులు తరలివెళ్ళారు. కాగా చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య ఆధ్వర్యంలో సంఘ నాయకులు సభ్యులు తరలి వెళ్లారు.

## దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**చొప్పదండి ,మార్చి 9 (ప్రజా జ్యోతి ):**
జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నాగునూర్ గ్రామంలో దుండగులు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం పైన చెప్పుల దండ వేసి అవమానపరచడాన్ని మాల మహానాడు, బిఎస్పి నాయకులు ఖండించారు. ఈ సంఘటన చాలా దారుణమని, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలనీ చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఆదివారం పిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు యావత్ భారతదేశం దిగ్భ్రాంతి చెందే అంశమని అన్నారు. నిందితులు ఎంతటి వారైనా, వెనక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నా,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ,వారి పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎస్ ఐ ని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాల మహానాడు మండల అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య,బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి పిట్ట మనోహర్,పిట్టల ఉదయ్ ,పిట్ట నవీన్, కాటం శంకర్,కుక్కల రామయ్య,కాయిత లచయ్య, పిట్ట నర్సయ్య,తమ్మడి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలి




**చొప్పదండి ,మార్చి 9 (ప్రజా జ్యోతి ):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలిలకు అన్ని పార్టీలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య అన్నారు. హైదరాబాద్ కు మహాసభకు హాజరవడానికి వెళ్తున్న సందర్భంగా ఆదివారం "ప్రజా జ్యోతి "తో మాట్లాడారు. పద్మశాలిల వాటా, ఆత్మగౌరవం, అధికారం కోసం "హలో పద్మశాలి చలో మహాసభ" కార్యక్రమం ఏర్పాటు చేశారని చెప్పారు. తమ వాటా కోసం, తమ హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. పట్టణ పద్మశాలి సంఘం నాయకులు సభ్యులు బస్సుల్లో హైదరాబాద్ తరలి వెళ్లారు.

## వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు విజయవంతం

**కరీంనగర్ బ్యూరో,మార్చి 09, (ప్రజాజ్యోతి)**
వైశ్య సేవా కేంద్రం సౌజన్యంతో, కేంద్ర అధ్యక్షులు చిదుర సురేష్ ప్రోత్సాహంతో, వాసవి క్లబ్ శాతవాహన కరీంనగర్ అధ్యక్షులు ఎలగందుల మునీందర్ ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవన్లో మెగా హెల్త్ క్యాంపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యశోద హాస్పిటల్, మలక్ పేట్, హైదరాబాద్ వైద్య బృందం సమర్థంగా నిర్వహించింది.ఈ ఆరోగ్య శిబిరంలో మొత్తం 311 మంది తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకున్నారు. వైద్యులు నిశితంగా పరిశీలించి, అవసరమైన సలహాలు అందించారు. వైద్యుల సూచనల మేరకు చెకప్ చేయించుకున్న వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.కరీంనగర్ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంప్ పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వైద్య సదుపాయాలు అందించిన



యశోద హాస్పిటల్ వైద్య బృందానికి, అలాగే సహకారం అందించిన వాసవి క్లబ్ శాతవాహన సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కా ర్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వాసవి క్లబ్ శాతవాహన అధ్యక్షులు ఎలగందుల మునీందర్, సెక్రటరీ ఉల్లాల సత్యనారాయణ, జెడ్ సి పోకల లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ, వైశ్య సేవా కేంద్రం అ ధ్యక్షులు చిదుర సురేష్, సెక్రటరీ పెద్ది విద్యాసాగర్, కోశాధికారి ముత్యాల ర మేష్, అలాగే వైశ్య సేవా కేంద్రం డైరెక్టర్లు, మహాసభ నాయకులు విశేష పాత్ర పోషించారు.

## పాలసీ అంటే ప్రమాదం జరిగినప్పుడు తీసుకునేది కాదు

–హెల్త్ పాలసీ మనిషి ఆరోగ్యానికి ఆస్థి..

–కేర్ ఇన్సురెన్స్ తెలంగాణా ఏజెన్సీ హెడ్ శేఖర్..





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి09:**
ప్రస్తుత ఆధునిక జీవన విధానంలో ప్రతీ ఒక్కరు హెల్త్ పాలసీ కలిగి ఉండటం అనేది తప్పనిసరని కేర్ హెల్త్ ఇన్సురెన్స్ కంపనీ తెలంగాణా ఏజెన్సీ హెడ్ వెన్నం శేఖర్, బ్రాంచి హెడ్ మంథెన క్రిష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కూడలి సమీపంలో కేర్ హెల్త్ ఇన్సురెన్స్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన వారు మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన తర్వాత హెల్త్ పాలసీ తీసుకొని ఉంటే బాగుండని అనుకోవడం పరిపాటి అయ్యిందని, ప్రమాదానికి ముందే హెల్త్ పాలసీ తీసుకోవడం వల్ల కార్పోరేటు ఆసుపత్రుల్లో సైతం ఖరీదైన వైద్యాన్ని కూడా ఉచితంగా చేసుకునే అవకాశం ఉందన్నారు. హెల్త్ పాలసీ సైతం ఒక మనిషి ఆరోగ్యానికి ఆస్థి వంటిందేనని తల్లిదండ్రులు తమ వారసులకు ఆస్థులు కూడబెట్టడంతో ఆరోగ్య భద్రతకోసం హెల్త్ పాలసిని సమకూర్చాలని ఇరువురు సూచించారు. అమెరిక, జర్మని వంటిదేశాల్లో పుట్టిన బిడ్డకు హెల్త్ పాలసీ చేసే విధంగా చట్టాలు ఉన్నాయని వారు తెలిపారు. పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ కార్యాలయ సేవలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని, హెల్త్ పాలసి చేసుకోవాలని భావించే వారికోసం సేవలు అందించనున్నట్లు వివరించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఏజెంట్లను వారు సన్మానించారు. ఈ ప్రారంభోత్సవంలో ఏరియా హెడ్ సురేష్, ట్రైయినర్ సుధీర్, కుమారస్వామి, రవీందర్, మల్లేష్, రమేష్, కేర్ హెల్త్ ఏజెంట్లు, లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో హైనా దాడిలో గేదె దూడ మృతి

### ప్రభుత్వమే ఆదుకోవాలన్న బాధిత రైతు చెప్యాల శ్రీనివాస్ గౌడ్

**చిగురుమామిడి మార్చి 09 (ప్రజా జ్యోతి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని న వాబుపేట గ్రా మానికి చెందిన చెప్యాల శ్రీనివాస్ గౌడ్ అనే రైతుకు చెందిన గేదె దూడపై హైనా దాడి చేయగా మృతి చెందినట్లు బాధిత రైతు శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.రోజువారి లాగే తన వ్యవసాయ పొలం వద్ద లేగదుడను కట్టివేసి ఇంటికి వెల్లి తిరిగి ఆదివారం తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లేసరికి గేదె దూడపై హైనా దాడి చేసి హతమార్చిందన్నారు.బాధిత రైతు శ్రీనివాస్ వెంటనే ఫారెస్ట్ అధికారులతో పాటు,పశువైద్యాధికారి సమాచారం అందజేసినట్లు చెప్పారు. 11నెలల గేదె దూడ దాదాపు 10వేల రూపాయల విలువ ఉంటుందని చెప్పారు.బాధిత శ్రీనివాస్ ను ప్రభుత్వం తప్పకుండా ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు.రైతులు తమ పశువులను కంచె ఏర్పాటు చేసుకొని అందులో ఉంచాలని,పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారి శేఖర్ రైతులకు సూచిస్తున్నారు.ఈ ప్రాంతంలో హైనా దాడులు ఎక్కువ సంఖ్యలో జరుగుతున్నాయని రైతులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.



# మొబైల్ ఫోన్ తో పరారైన వ్యక్తి పై కేసు నమోదు

**ఆన్లైన్ గేమ్ కోసం 1లక్ష40వేలు ట్రాన్స్ఫర్**

**పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి... పట్టణ సిఐ వరగంటి రవి**





*జమ్మికుంట, మార్చి 9 (ప్రజాజ్యోతి):*

జమ్మికుంట పట్టణంలోని ప్యారడైజ్ బిర్యాని సెంటర్ యజమాని ఆబాది జమ్మికుంట కు చెందిన మిర్జాన్ ఇమ్రాన్ బేగ్ కి చెందిన మొబైల్ ఫోన్ ని ఓ వ్యక్తి ఫోన్ మాట్లాడుతానని చెప్పి పట్టుకొని పరారైండని ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.. బాధితుడు మిర్జాన్ ఇమ్రాన్ బేగ్, పట్టణ సిఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ప్యారడైజ్ బిర్యాని సెంటర్ రోజులాగే కార్యకలాపాలు నిర్వహిస్తున్న క్రమంలో తన బిర్యాని సెంటర్ కి అప్పుడప్పుడు వచ్చి తనతో మాట్లాడే జమ్మికుంట పట్టణానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ భాష 35 సంవత్సరాల వ్యక్తి ఇంట్లో వారితో ఫోన్ చేసుకొని మాట్లాడాలని చెప్పి తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్ తీసుకొని పక్కకు వెళ్లి మాట్లాడినట్టుగా నటించి అక్కడి నుండి పరారయ్యాడని ఆ తర్వాత తన ఫోన్ లో ఆన్లైన్ గేమ్ ఆడుతూ తన బ్యాంక్ అకౌంట్ నుండి 1లక్ష 40వేలు ఆన్ లైన్ గేమ్ కోసం ట్రాన్స్ఫర్ చేశాడని మిర్జాన్ ఇమ్రాన్ బేగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహమ్మద్ ఇమ్రాన్ భాష పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.

**పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి ...: పట్టణ సిఐ వరగంటి రవి**

ప్రస్తుత పరిస్థితుల్లో మొబైళ్లను పెద్దల కంటే పిల్లలే ఎక్కువగా వాడేస్తున్నారని, వాటి ఫీచర్లు తల్లిదండ్రుల కంటే పిల్లలకే ఎక్కువగా తెలుస్తున్నాయని దీన్ని ఆసరాగా చేసుకొని పిల్లలు ఆన్లైన్ గేమ్ అలవాటు పడి తల్లిదండ్రులకు తెలవకుండా బ్యాంక్ అకౌంట్ లోని డబ్బులను ఖాళీ చేస్తున్నారని అన్నారు.. తమ పిల్లలపై ప్రత్యేక దృష్టిని పెట్టి విద్యార్థులను చెడు అలవాట్లకు మల్లకుండా, చిన్నారులు ఫోన్లలో ఆటలకు బానిసలుగా మారేందుకు కారణమై.. మానసికంగా విపరీతస్థితికి దారితీస్తోంది. ఎదిగే వయసులో ఈ పరిణామాలు మెదడు పై పడి ఎదుగల తగ్గి మానసికంగా ప్రభావాన్ని చూపుతున్నాయని అలాంటి పరిణామాలు ఎదుర్కోకుండా చూసుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.

# రాయల సుభాష్ చంద్ర బోస్ ఆశయాలని కొనసాగిద్దాం

**న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్**




*గోదావరిఖని , మార్చి 9 (ప్రజా జ్యోతి)*

విప్లవ మేధావి,ప్రతిఘటన ఉద్యమ దళపతి దివంగత రాయల సుభాష్ చంద్ర బోస్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో ఆదివారం విప్లవ మేధావి,ప్రతిఘటన ఉద్యమ దళపతి దివంగత రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ ఖమ్మం జిల్లా పిండిపోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే తిరుమలాయపాలెం మండలంలో భూస్వాములు,పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు.దేశంలోని అర్థ వలస,అర్థ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించారన్నారు.వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకొని నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించారని,అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాయే సరియైన మార్గమని భావించి 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడన్నారు.గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షలాది ఎకరాలు భూములు పంచారని తెలిపారు. పార్టీలో అతివాదులకు,అవకాశవాదులకు చీలిక వాదులకు వ్యతిరేకంగా పార్టీని ఆయన జీవితాంతం సిపిఐ (ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ గానే ఐక్యంగా పార్టీని కాపాడారని,దేశంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి ప్రజా సంఘాలు ఉండాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్న విద్య,వైద్యం,పంటలకు గిట్టుబాటు ధరలు,ఫీజు రియంబర్స్మెంట్, కార్మిక సమస్యలు,భూ సమస్యలు,తాగు,సాగు నీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక పోరాటాలు నిర్వహించినట్లు చెప్పారు.రవన్న ఎంచుకున్న లక్ష్యాలను పరిపూర్తి చేయాలని,బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,సీ పీ ఐ (ఎం ఎల్ ) న్యూడెమోక్రసీ ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు చిలుక శంకర్,ఈదునూరి రామకృష్ణ,ఐ.రాజేశం,డీ.బుచ్చమ్మ,ఎం కొమరయ్య,చింతల శేఖర్,ఎడ్ల రవికుమార్,ఐ.సాంబయ్య,లక్ష్మి ,పద్మ ,శ్రీనివాస్,సంతోష్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రామకోటి నామ లిఖిత యజ్ఞం





*జమ్మికుంట, మార్చి 9 (ప్రజాజ్యోతి):*

శ్రీ నీలకంఠ భజన మండలి కరీంనగర్ గణేష్ నగర్ వారి ఆధ్వర్యంలో శ్రీరామ కోటి నామాలికత యజ్ఞం మహోత్సవం అంగరంగ వైభవంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో అపర అయోధ్యగా పేరుగాంచిన సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు శ్రీరామ కోటి నామాలికిత యజ్ఞం మహోత్సవం అంగరంగ వైభవ నిర్వహించారు. కరీంనగర్ పట్టణనికి గర్రెపల్లి రమాదేవి ఆంజనేయులు మాట్లాడు తూ శ్రీ నీలకంఠ భజన మండలి ప్రథమ వార్షికోత్సవం 2024 పురస్కరించుకొని శ్రీరామ కోటి నామా లిఖిత 211 పుస్తకాలను ముద్రించి రాయడం పూర్తి చేసుకొని సంతోషిస్తున్నామని రామకోటి రాసిన పుస్తకాలను అపర భద్రాద్రిగా కొలువుతీరిన ఇల్లంత కుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయంలో సమర్పించి శ్రీ సీతారామచంద్రస్వామి ఫల పంచామృతలతో అభిషేకం చేయించి రామకోటి పుస్తకాలకు పూజా కార్యక్రమం చేయడం జరిగింది .దేవాలయ ప్రాంగణంలో భక్తులతో సహా 11 ప్రదక్షిణలు చేసి రామకోటి గర్భాలయంలో రామకోటిని వేయడం చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో భజన సంకీర్తనలతో కోలాట దాండియాలతో ఆలయ ప్రాంగణంలో రామకోటి స్తూపంలో పుస్తకాలు వేయడం జరిగింది.. భజన మండలి గౌరవ అధ్యక్షులు గర్రవెల్లి ఆంజనేయులు రమాదేవి, వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠ భజన మండలి బృందం సంధ్య శ్రీధర్ గౌడ్ వీణవంక గోవిందస్వామి, శ్రీధర్ గట్టయ్య స్వామి, మహీధరరావు, ధర్మా రం సారయ్య ,తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు పాలాభిషేకం

**సి ఆర్ ఆర్ గ్రాంట్ ద్వారా97.50 లక్షలు మంజూరు.. కృతజ్ఞతలు తెలిపిన దళిత నాయకులు**



*ముత్తారం మార్చి, 09 (ప్రజా జ్యోతి)*

మండలంలోని ఓడేడు గ్రామంలో ఎస్సీ కాలనీలో మంత్రి శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు. CRR (SC COMONENT) నిధుల ద్వారా 97 లక్షల 50 వేల రూపాయలు మండలంలోని వివిధ గ్రామాలకు ఎస్సీ కాలనీలో పలు అభివృద్ధి పనులకు సిసి రోడ్లు మరియు డ్రైనేజీల కొరకు మంజూరు చేసిన సందర్భంగా నాయకులు దుదిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,ముత్తారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెన. సంపత్ దళిత నాయకులు రత్న జంపయ్య మాట్ల రవి, మండల ఎస్సీసీఎల్ ఉపాధ్యక్షులు రత్న కొమురయ్య, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు రత్న నాగరాజ్,రత్న శంకర్ కల్వల మొగిలి రత్న సందీప్ రత్న రమేష్ రత్న సమ్మయ్య రత్న స్వామి రత్న రాజయ్య రత్న శ్రీమాన్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్ సీనియర్ గ్రామ శాఖ నాయకులు కోటగిరి శ్రీనివాస్ తీగల సత్తన్న సుదాడి సంపత్ రావు అల్లాడి రాజు నారాయణ మంత్రి సారయ్య నరాల మల్లయ్య రత్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

*చిగురుమామిడి,మార్చి09 (ప్రజా జ్యోతి)*



చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన కొండం సంపత్ రెడ్డి(48) అనే వ్యక్తి అప్పుల బాధతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన సీతారాంపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొండం సంపత్ రెడ్డి గత తొమ్మిది నెలల క్రితం కొండగట్టు దేవస్థానం ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంగా రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలవని వాహనం ఢీకొట్టడంతో సంపత్ రెడ్డి కుడి చేయి విరిగిపోయింది.ఈ నేపథ్యంలో స్వయం ఉపాధి కింద చిగురుమామిడి హెచ్ పి పెట్రోల్ పంపు దగ్గర టేలపెట్టుకొని జీవనోపాధి సాగిస్తున్నాడు.ఈ క్రమంలో అప్పుల బాధలు అధికం కావడంతో అప్పులు తీర్చే మార్గం లేక మనోవేదనతో కుమిలిపోతుండేవాడని గ్రామస్తులు తెలిపారు.ఉన్న ఎకరంన్నర భూమిని కూతురు సుప్రజ పెళ్లి కోసం అమ్మి పెళ్లి జరిపించాడని అంతకుముందున్న అప్పుతోపాటు పెళ్లి అప్పు దాదాపు 8లక్షల వరకు బకాయి ఉన్నట్లు గ్రామస్తులు వెల్లడించారు.భార్య తన తల్లి ఆరోగ్యం బాగు లేనందున అంటకాలపల్లి గ్రామానికి వెళ్లిందని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆదివారం రాత్రి 12గంటల ప్రాంతంలో దూలానికి,ఉరి వేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య స్వరూపతోపాటు కుమారుడు కృష్ణ అజయ్ రెడ్డి పోలీసులకు ఇచ్చిన దరఖాస్తుతో పోలీసులు కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నారు.కాగా మృతుని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

*మల్లాపూర్ మార్చ్ 09,ప్రజాజ్యోతి:*

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే సహించేదిలేదని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. ధర్మారం శివారులో కొందరు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్ఐ కె. రాజు ఆదివారం రాత్రి దాడులు జరిపారు. ఈ ఘటనలో సుమారు 16 బ్యాగుల రేషన్ బియ్యం,10 క్వింటల్ల బియ్యం పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ ఎస్ ఐ రాజు మాట్లాడుతూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని,కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కొండాపూర్ లో నూతన కళాకారుల కమిటీ ఎన్నిక





*చిగురుమామిడి మార్చి 09 (ప్రజా జ్యోతి)*

చిగురుమామిడి మండలంలో కొండాపూర్ గ్రామం కళాకారుల కమిటీ ఎన్నిక తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ చిగురుమామిడి మండల అధ్యక్షుని ఆదేశాల మేరకు మండల కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కొండాపూర్ లో కళాకారుల గ్రామ కమిటీ ఎన్ని క చేయడం జరిగినది ఇందులో గౌరవ అధ్యక్షులుగా వంగర మల్లేశం, అధ్యక్షులుగా బింగి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా వేమునూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా తౌటు రాజారామ్,కోశాధికారిగా వేమునూరి సంపత్, సహాయ కార్యదర్శిగా చీకుట్ల రాజు, గౌరవ సలాదారుడిగా వేమునూరి భా స్కర్, సభ్యులుగా వంగర చంద్రమౌళి, పెద్దపెల్లి జనార్ధన్, తౌటు గంగా రం, వేమునూరి కేదారి, బింగి వెంకటేష్, సున్నం ప్రసాద్, బూర్ల కుమార్, పైడిపల్లి సాయి కుమార్, బైరి శివగంగ యాదవ్ అమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### ప్రతి మగవాడి విజయం వెనుక స్త్రీ పాత్ర కీలకం

### వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అఖిలాండం



*జమ్మికుంట, మార్చి 9 (ప్రజాజ్యోతి) :*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలను వాసవి వనిత క్లబ్ సభ్యులతో పాటు ఆర్యవైశ్య మహిళలు పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అఖిలాండమ్ సంధ్యారాణి దోమ కుంట్ల జ్యోతి మాట్లాడుతూ, సమాజంలో మహిళల పాత్ర కీలకమని ప్రస్తుతం ఉన్న ఈ పరిస్థితుల్లో మగవాడితో దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారు అన్నారు. గృహిణిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నది మహిళలే అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవ రోజుగా గుర్తించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. వాసవి వనిత క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఆడది అంటే అబల కాదు సభల అని నిరూపించే రోజులు వచ్చాయని ప్రతి రంగంలో మహిళలు తమ వంతు పాత్ర పోషిస్తూ మగవాళ్ళతో సమానంగా పోటీ పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. అనంతరం వివిధ వేషాదరణతో పిల్లలు చేసిన నృత్యాలు పెద్దలను ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన పిల్లలకు వాసవి వనిత క్లబ్ ద్వారా బహుమతులు ప్రధానం చేశారు. క్లబ్ సభ్యులతో పాటు మహిళలందరూ కూడా ఉత్సాహంగా పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో కూడా వాసవి వనిత క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# జైలుకు పోయిన జల్సాలు మానలేదు..

### బ్యాటరీల దొంగతనాలతో అడ్డంగా దొరికిన మాజీ నేరస్తులు

### దొంగ తనాలని వృత్తిగా ఎంచుకొని అనేకమార్లు జైలుకు పోయిన జల్సాల మోజు తీరక తిరిగి దొంగ తనలకు పాల్పడి అడ్డంగా దొరికిన బ్యాటరీల దొంగలు



*పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 9:*

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో ఈ నెల 3న లారీ లకు సంబంధించిన 22 బ్యాటరీలను దొంగతనం చేసిన దొంగలను సుల్తానాబాద్ పోలీసులు శాఖ చక్యంగా పట్టుకున్నట్లు ఎస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ....మంచిర్యాల జిల్లా సి సి నస్పూర్ గాంధీనగర్ కు చెందిన మోటం శ్రీను( 29 )సంవత్సరాలు గ్రామంలో ఖాళీ బీరు సీసాలు ఏరు కొని విక్రయిస్తూ జీవించేవాడు. బీరు సీసాలు విక్రయించగా వచ్చిన డబ్బు లు తన అవసరాలకు జల్సా లకు సరి పోకపోవడంతో దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో 2019 సంవత్సరంలో వెల్గటూర్ మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో ఓ మొబైల్ షాప్ లో షెటర్ తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడగా వెల్గటూర్ పోలీసులు శ్రీను ను అరెస్టు చేసి జైలుకు పంపగా తిరిగి బెయిల్ పై వచ్చి మళ్లీ బీరు సీసాలు వ్యాపారం చేస్తూ 2021 సంవత్సరంలో ఇందారం శివారులో జైపూర్ మండలంలో ఓ హార్డ్వేర్ షాపులో సుమారు ఐదు టన్నుల ఇనుము మరియు సీసీటీవీ మానిటర్ డివిఆర్ ను దొంగలించగా జైపూర్ పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు తరలించారని తెలిపారు. తిరిగి జైలు నుండి వచ్చిన మోటం శీను తన సమీప బంధువు అయినా తూర్పాటి మహేష్ ( 29) సంవత్సరాలు గణేష్ నగర్, అరుణ్ అక్క నగర్ శ్రీరాంపూర్ మంచిర్యాల జిల్లా మేస్త్రి పని చేస్తూ జీవించే వాడని మోటం శ్రీనుతో కలిసి ఈనెల 03 నా శీను మారుతి జెన్ కారులో కరీంనగర్ కు వెళ్లి తమ పనులు ముగించుకొని తిరిగి రాత్రి 11:30 గంటల సమయంలో మంచిర్యాలకు వెళుతుండగా మార్గమధ్యలో శాస్త్రి నగర్ హనుమాన్ టెంపుల్ వద్ద లారీలు నిలిపి ఉండడం చూసి దాదాపు రాత్రి 11:30 గంటల సమయంలో 22 లారీల బ్యాటరీలను చోరీకి పాల్పడి తమ కారులో నస్పూర్ కు తరలించి భద్రపరచారని తిరిగి నేడు వాటిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా సుల్తానాబాద్ చెరువు కట్ట సమీపాన పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించగా అనుమానస్పదంగా కనిపించడంతో తనిఖీచేగా లారీలకు సంబంధించిన 22 బ్యాటరీలు కారు లో కనిపించడంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీకి పాల్పడినట్లు అంగీకరించారని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. లారీ యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



*జమ్మికుంట మార్చి 9,( ప్రజాజ్యోతి ):*

జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణురాలు యూరాలజిస్ట్ డాక్టర్ గీతాంజలి నరేష్ చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి13న కిడ్నీ డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రానున్న వేసవిలో అందరూ ఎండలలో ఎక్కువగా తిరగడం వలన శరీరం డీహైడ్రట్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కాబట్టి పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ వేసవిలో శీతల పానీయాలు కాకుండా కొబ్బరినీళ్లు నిమ్మరసం లాంటివి సేవించాలని అన్నారు. అనంతరం మేనేజ్మెంట్ ఎల్కా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క ఉచిత మెగా వైద్య శిబిరంలో ఉచిత కన్సల్టెన్సీ తో పాటు కిడ్నీలను, కిడ్నీలో రాళ్లను పరీక్షించే స్కానింగ్, సిరం క్రియాటిన్ (కిడ్నీ యొక్క పనితీరు పరీక్షించే పరీక్ష), మూత్ర పరీక్ష తో పాటు పలు ఉచిత సేవలు కల్పించినట్లు తెలిపారు.

# పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం

*జగిత్యాల రూరల్, మార్చి9, ప్రజా జ్యోతి*



జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలోని శ్రీదుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానం నందు ఉప ఆలయము లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఆదివారం రోజున మధ్యాహ్నము 12:30 కు దేవాలయం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించబడినది. ఈ సందర్భంలో దేవాలయమునకు పెంబట్ల, కోనాపూర్ , పోచంపేట గ్రామాలకు చెందిన మహిళలు 108 కళాశాలను స్వామివారికి అభిషేకం నిమిత్తము సమర్పించినారు.ఈ కార్యక్రమం నందు దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్లశంకరయ్య, వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు గురునాథం మల్లారెడ్డి, మాజీ ధర్మకర్తలు కొండ్ర రామచంద్రరెడ్డి, వాసం శ్రీనివాస్, ఫంగ కిష్టయ్య, తోడేటి శేఖర్ గౌడ్, తోడేటి గోపాల కిషన్, కొంగరి లింగారెడ్డి, కాలగిరిబాపురెడ్డి,బొక్కల సునీత రమేష్ మరియు భక్తులు పాల్గొన్నారని కార్యనిర్వహణ అధికారి వి.అనుష తెలిపారు.

# కుల అహంకారుల వల్లే అంబేద్కర్ విగ్రహానికి అవమానం

### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపణ



*జగిత్యాల,మార్చి 09 ప్రజాజ్యోతి*

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహన్ని చెప్పుల దండతో అవమానించడమంటే కుల అహంకారంతో విర్రవిగే వారి వల్లేనని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. ఆదివారం జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం నాగునూర్ గ్రామంలో అవమానానికి గురైన అంబేద్కర్ విగ్రహాన్ని సంఘ నాయకులతో కలిసి పేట భాస్కర్ సందర్శించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూల దండలు వేశారు. అనంతరం పేట భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అక్కసుతో కుల అహంకారులు ఈ దుర్ఘటనకు పాల్పడ్డారని, వారు ఎంతటి వారైన సరే వారిపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పేట భాస్కర్ డిమాండ్ చేశారు. దేశమంతా అంబేద్కర్ యిజం అవసరమని దేశం కోసం ఆయన చేసిన త్యాగాలకు ఎవరు సరిపోరని, అంతటి మహానీయుడి విగ్రహాన్ని అవమానించడం సబబుగా లేదని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మహానీయుల విగ్రహాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, మండల అధ్యక్షులు పుదూరి శోభన్, గ్రామ అధ్యక్షులు ఎవుసం గంగాధర్, జిల్లా నాయకులు శనిగారపు రాజేష్, జాగర్ల రాజయ్య, స్థానిక నాయకులు మచ్చ జగన్, రాహుల్, వంశీ, తిరుపతి పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

*జగిత్యాల టౌన్, మార్చి 9, ప్రజా జ్యోతి*



ఆంధ్రప్రదేశ్ లోని పిఠాపురం చిత్రడా లో మార్చి 14న జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జగిత్యాల నియోజకవర్గం నుండి తరలి వెళ్లేందుకు ఆదివారం రోజు జగిత్యాలలోని భాగ్య రాజ్ పంక్షన్ హాల్ లో జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం కార్యకర్తలు , ఇంచార్జి బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో సమావేశ సదస్సు నిర్వహించారు ఈ సమావేశం లో మార్చి 14న జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ని నియోజకవర్గ ఇంచార్జి చేతుల మీదగా ఆవిష్కరించారు ఈ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహన సమావేశం లో పార్టీ జగిత్యాల రూరల్ అధ్యక్షులు బొల్లి రాము పట్టణ నాయకులు అనుమండ్ల శేఖర్, శ్రావణ్, హుస్సేన్ శ్రీకర్, రాయికల్ మండల కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ వీర మహిళలు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేక యువతి ఆత్మహత్య


*కొడిమ్యాల,మార్చి 09,(ప్రజాజ్యోతి ):*



మతిస్థిమితం లేక ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొడిమ్యాల మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం దమ్మయ్యపేట గ్రామానికి చెందిన మన్నెగుంట్ల పుష్పలత(24) కొన్ని రోజులుగా మతిస్థిమితం లేక ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది అదే గ్రామానికి చెందిన శివలింగాల గుట్టపైన ఒక చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

# అంతర్గాం గ్రామ శివారు ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తుతెలియని మహిళా మృతదేహం

*జగిత్యాల రూరల్ మార్చి 9 ప్రజా జ్యోతి.*



అంతర్గాం గ్రామ శివార్లలోని ఎస్సారెస్పీ కెనాల్ లో నీటిపై తెలియడుతూ గుర్తు తెలియని మహిళ మృతదేహాం లభ్యం ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోరుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ నూతన కార్యవర్గం




*కోరుట్ల మార్చి 09 ప్రజాజ్యోతి ప్రతినిధి*



కోరుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం నిర్వహించగా, అధ్యక్షుడిగా కటుకం గోవర్ధన్,ఉపాధ్యక్షుడిగా వాజిద్, ప్రధాన కార్యదర్శిగా అల్లే రమేష్, సహాయ కార్యదర్శిగా వడ్లకొండ రమేష్, కోశాధికారిగా మండలోజు అంజయ్యలు ఎన్నికైనారు, ఈ సందర్భంగా అధ్యక్షుడు కటుకం గోవర్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి అధ్యక్షుడిగా గెలిపించినందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సొసైటీ అభివృద్ధికి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

# జగిత్యాల జిల్లాలో నేటి నుండి ప్రజావాణి తిరిగి ప్రారంభం

*జగిత్యాల టౌన్, మార్చి 9, ప్రజా జ్యోతి*

జగిత్యాల జిల్లా లోని జిల్లా కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేటి 10.03.2025 నుండి యథాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా రద్దు చేయబడిన ప్రజావాణిని తిరిగి ఈ సోమవారం (10.03.2025) నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజల తమ అర్జీలను సమర్పించవచ్చని సూచించారు.